తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

25 సెప్టెంబర్ 2026

పేజీలు : 8

Follow :






# వేయి రోజుల పాలన విజయాలను చాటేలా సిరిసిల్ల సభ

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సెప్టెంబర్ 30న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని, దీన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ఎఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి తో కలిసి ప్రభుత్వ విప్ మాట్లాడారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ చేనేత రంగానికి గత ప్రభుత్వం పెట్టిన రూ.300 కోట్ల బకాయిలు చెల్లించామని, గత ఏడాది 6.66 కోట్లు, ఈ ఏడాది 4.60 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.250 కోట్లు, కలికోట సూరమ్మ ప్రాజెక్టు భూసేకరణకు రూ.80 కోట్లు విడుదల చేశామన్నారు. 22-ఏ జాబితాలో ఉన్న పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పేరుతో జరిగిన భూ బదలాయింపులు, ఫామ్ హౌస్ ల చుట్టూ ఉన్న భూములపై ప్రభుత్వం విచారణ చేస్తుందన్నారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలను బస్సుల ద్వారా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామ, మండల స్థాయిలో సమా వేశాలు పెట్టాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య, తూమ్ జలపతి, రిటైర్డ్ ఏఈ లక్ష్మణ్, జూల దిలీప్, మోహన్, జక్కు లింగారెడ్డి, జక్కుల లక్ష్మణ్, తిక్క భూమయ్య, వంశీ, సింగిల్ విండో డైరెక్టర్లు తర్రె మనోహర్, ధర్నా మల్లేశం, మాడిశెట్టి అభిలాష్, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి శ్రీనివాస్, తర్రె లింగం, కొమిరె శంకర్, పల్లి గంగాధర్, ఉమ్మడి మానాల గ్రామాల సర్పంచులు, పెద్ద ఎత్తున రుద్రంగి, ఉమ్మడి మానాల గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి కథనానికి స్పందన

## అధికారులు చర్యలు!



**గన్నేరువరం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** జనంసాక్షి దినపత్రికలో 23-09-2026న "గన్నేరువరంలో పారిశుధ్యం అస్తవ్యస్తం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, నీటి నిల్వ సమస్యపై జనంసాక్షి కథనం వెలువడగానే గన్నేరువరం గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించారు. కార్యదర్శి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలోని డ్రైనేజీ ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. నిలిచిపోయిన వర్షపు నీరు, మురుగు నీటిని తొలగించి పారుదల సరిచేశారు. దోమల బెడద తగ్గేలా బ్లీచింగ్ పౌడర్ చల్లి చర్యలు చేపట్టారు. జనంసాక్షి కథనానికి తక్షణమే స్పందించి సమస్య ను పరిష్కరించిన పంచా యతీ కార్యదర్శి వెంకట్ రెడ్డికి కాలనీ వాసులు, స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన జనంసాక్షి పత్రికకు, జర్నలిస్టు బుర్ర రాజ్ కోటికి కూడా కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.


గన్నేరువరంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

దోమల బెడదతో కాలనీవాసుల అవస్థలు

జనంసాక్షి

23 Sep 2026 - Page 7

https://epaper.janamsakshi.org/clip/553187

# గడ్కోల్ సొసైటీ బ్రాంచ్ లో ఇష్టారీతిన వ్యవహారం?

## యూరియా పంపిణీలో సిబ్బంది తీరుపై రైతుల ఫిర్యాదులు

## సమయపాలనకు తిలోదకాలు.. యాప్‌లో 10.45 గంటలకు స్టాక్ నమోదు

**సిరికొండ, సెప్టెంబర్ 24 (జనంసాక్షి ):** సిరికొండ మండలంలోని హొన్నజిపేట సొసైటి గడ్కోల్ బ్రాంచ్ లో యూరియా పంపిణీ వ్యవహారంపై రైతులు పలు ఆరోపణలు, ఫిర్యాదులు చేస్తున్నారు. యూరియా స్టాక్‌ను యాప్‌లో నమోదు చేసే సమయం నుంచి రైతులకు పంపిణీ చేసే విధానం వరకు కొన్ని అంశాలపై స్పష్టత అవసరమని రైతులు కోరుతున్నారు. సిబ్బంది తమతో వ్యవహరిస్తున్న తీరుపై కూడా కొందరు రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూరియా స్టాక్‌ను ఉదయం 8 గంటలకు యాప్‌లో నమోదు చేయాల్సి ఉండగా, గడ్కోల్ సొసైటీ బ్రాంచ్‌లో ఉదయం 10.45 గంటల సమయంలో స్టాక్‌ను యాప్‌లో నమోదు చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. సిరికొండ సొసైటీ పరిధిలో ఉదయం 8 గంటల సమయాన్ని పాటిస్తున్నట్లు చెబుతున్న రైతులు, ఇతర సొసైటీలు, ప్రైవేట్ డీలర్లు కూడా ఒకే విధమైన సమయపాలన పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సిబ్బంది తీరుపై రైతు ఆరోపణ**

గడ్కోల్ సొసైటీ బ్రాంచ్ లో ఎ యూరియా తీసుకునే క్రమంలో తనకు ఎదురైన పరిస్థితిపై ఓ రైతు మండల వ్యవసాయ అధికారిని కలిసి వివరించినట్లు తెలిపాడు. సొసైటీ సిబ్బందిలో మల్కి సంజీవ్ అనే వ్యక్తితో యూరియా విషయమై మాట్లాడిన సమయంలో, "రైతును రుబాబు చేస్తున్నావా? ఎక్కువగా మాట్లాడకు. ఇష్టం ఉంటే తీసుకో, లేకుంటే బుకింగ్‌ను రద్దు చేసుకో" అంటూ తనతో ఇష్టారీతిగా మాట్లాడినట్లు రైతు ఆరోపించాడు. రైతులతో మాట్లాడేటప్పుడు దురుసుగా మాట్లాడుతున్నారని తాను భావించినట్లు రైతు పేర్కొన్నాడు. తన గ్రామం సిరికొండ సొసైటీ పరిధిలో ఉందని చెబుతూ, యూరియాను అక్కడే బుక్ చేసుకోవాలని, గడ్కోల్ సొసైటీకి ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించినట్లు రైతు తెలిపాడు. యూరియా బస్తా చినిగిన స్థితిలో ఉండటంతో దానిని తీసుకోవడానికి తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్లు చెప్పాడు. దీంతో యూరియా ఇవ్వడం కుదరదని, బుకింగ్‌ను రద్దు చేసుకుని డబ్బులు తీసుకోవాలని చెప్పినట్లు రైతు పేర్కొన్నాడు. ఈ విషయాన్ని తాను మండల వ్యవసాయ అధికారికి వివరించినట్లు తెలిపాడు.

**వైస్ చైర్మన్‌గా చెప్పుకున్న వ్యక్తిపైనా ఆరోపణ**

ఇదే వ్యవహారంలో మరో వ్యక్తి తనను తాను సొసైటీ వైస్ చైర్మన్‌గా చెప్పుకుంటూ తనతో మాట్లాడినట్లు రైతు పేర్కొన్నాడు. "ఏఓకు ఫిర్యాదు చేస్తావా.. ఓకలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తావా?" అంటూ ప్రశ్నించినట్లు తెలిపాడు. సొసైటీ నుంచి ఇచ్చిన చినిగిన యూరియా బస్తాలను తీసుకోవాలని, తీసుకోవడం ఇష్టం లేకపోతే యాప్‌లోని బుకింగ్‌ను రద్దు చేసుకోవాలని సూచించినట్లు రైతు పేర్కొన్నాడు. అయితే యాప్‌లో యూరియా బుకింగ్ నమోదై ఉన్నప్పుడు తాను ఎందుకు రద్దు చేసుకోవాలని ప్రశ్నించానని, నిబంధనల ప్రకారం బుక్ చేసిన యూరియాను తీసుకుంటామని తాను చెప్పినట్లు రైతు వివరించాడు. ఈ వ్యవహారంపై కూడా తాను వ్యవసాయ అధికారిని కలిసి వివరించినట్లు తెలిపాడు.



**సమయపాలనపై అధికారుల దృష్టి**

మండలంలో యూరియా పంపిణీకి సంబంధించి నిర్ణీత సమయాన్ని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్లు పాటించేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఒక్కో కేంద్రంలో ఒక్కో సమయంలో స్టాక్‌ను యాప్‌లో నమోదు చేయడం వల్ల యూరియా కోసం వచ్చే రైతుల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అలాగే రైతులకు సమానంగా యూరియా అందేలా పంపిణీ విధానాన్ని పర్యవేక్షించాలని కోరుతున్నారు. సిబ్బంది వ్యవహారశైలిపై వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని రైతులు కోరుతున్నారు. యూరియా బస్తాల పరిస్థితి, బుకింగ్ ప్రక్రియ, స్టాక్ నమోదు సమయం తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**విచారణ చేపడతాం: వ్యవసాయ అధికారి**



యూరియా స్టాక్‌ను యాప్‌లో నమోదు చేసే సమయంపై మండల వ్యవసాయ అధికారిని వివరణ కోరగా, ఉదయం 8 గంటలకు స్టాక్‌ను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే కొన్ని ప్రైవేట్ డీలర్లు, ఇతర గ్రామాల్లోని సొసైటీలు నిర్ణీత సమయపాలన పాటించడం లేదన్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. దీనిపై విచారణ జరిపిస్తామని తెలిపారు. గడ్కోల్ సొసైటీలో రైతులు చేసిన ఫిర్యాదులపై కూడా సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించి స్పష్టత ఇవ్వాలని, యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సమయపాలన, పారదర్శకత, సమాన పంపిణీ ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పాఠశాలల్లోఎఫ్ఎల్ఎన్ పని భారాన్ని తగ్గించండి

## వీణవంక మండల ఉపాధ్యాయులు



**వీణవంక సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
వీణవంక మండల ఎఫ్ ఎల్ ఎన్ పని భారాన్ని వీణవంక మండల పాఠశాలల్లోగురువారం రోజున భోజన విరామ సమయం నందు వీణవంక ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ పని భారాన్ని తగ్గించాలని మండల విద్యాధికారి శోభారాణికి వినతి పత్రాన్ని సమర్పించారు. పిఎస్,యుపిఎస్ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా పని భారం అధికం కావడం వలన ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. అందులో ఆన్లైన్ పనులు ఎఫ్ఆర్ఎస్ వర్క్,ఏక్ పెడ్ మా కే నామ్, ఎస్సీఈఆర్,స్పర్శ,ప్రశస్త్, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్,ఐఎస్ఎంఎస్ పోర్టల్, ఎఫ్ఎల్ఎన్ ఆన్లైన్ ఎక్సమ్, అడ్మిషన్స్ అలాగే ఆఫీస్ పనులకు సంబంధించిన రికార్డులు,రిజిస్టర్ల నిర్వహణ వివిధ నివేదికల తయారీ నెలవారి సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,అధికారిక పనులు,18 రకాల విషయాల బోధన,హాజరు శాతం పెంచడం,అభ్యసన ఫలితాల నమోదు,డేటా పనులు,రెమిడేషన్ టీచింగ్,ఎఫ్ఎల్ఎన్ అభ్యసన ఫలితాలు,టెస్ట్ బుక్స్,వర్క్ బుక్స్ నిర్వహణ, మూల్యాం కనం, టిఎల్ఎం తయారీ, పాఠ్యప్రణాళిక అనేక లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతున్నది అదే విధంగా డీఈవో, ఏఎంఓ,ఎఫ్ఎల్ఎన్ పర్యవేక్షణ బృందం,కలెక్టర్ బృందం, ఎంఈఓ,కాంప్లెక్స్ హెచ్ఎం తదితరుల పర్యవేక్షణ కూడా నిరంతరం ఉండడం వలన పాఠశాలల్లో పని చేసే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక ఉత్తర్వులు అవుతున్నారు. పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడం వారిపై ఇతర అదనపు పనులు కూడా ఉండడం వలన ఒత్తిడి మరింత పెరుగుతోంది ఇటీవల ప్రశాంత్ అనే చిల్వకోడూరు గ్రామం గొల్లపల్లి మండలం జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడు కాంప్లెక్స్ సమావేశాలలోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బాధ కలిగించే విషయం ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రాథమిక,ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులపై ఉన్న ఎఫ్ఎల్ఎన్ పని భారాన్నితగ్గించాలని,వారి మానసిక ఒత్తిడిని తగ్గించే చర్యలు తక్షణమే చేపట్టాలని కోరుతున్నాము ఉపాధ్యాయులను బోధనకు సంబంధించిన పనులకు మాత్రమే వాస్తవికంగా ఉపయోగించాలని తగిన విధంగా ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా వినమ్రంగ కోరుతున్నారు.



## గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

### మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, సిపి ప్రశంసలు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
మానవత్వమే అభిమతంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా మతసామరస్యానికి ప్రతీకగా, గంగా జమున తెహజీబ్ కు కేరాఫ్ కరీంనగర్ నగర వేదికగా, హిందూ – ముస్లిం భాయి భాయి అనే నినాదంతో జమ్ – జమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2005 నుండి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తన స్వంత ఖర్చుతో హిందూ – ముస్లిం సోదర భావాన్ని పెంపొందించేందుకు, మానవత్వపు పునాదిగా అద్భుతమైన సేవలు అందిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్నాడని, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ అన్నారు. మంత్రి పొన్నంప్రభాకర్, ఎమ్మెల్యేలు మేడిపల్లిసత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, గంగులకమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి బుధవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా, నగరంలోని రాజీవ్ చౌక్ లో బాదం మిల్క్, మినిరల్ వాటర్, లస్సీ, రూ అబ్జా, గులాబ్ వాటర్ స్టాల్ ను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, ఏసీపీలు, సిఐలు, హిందూ ఉత్సవ సమితి చైర్మన్ కుందారపు మహేశ్వర్, నాయకులు వూట్కూరి రాధాకృష్ణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈస్టాల్స్ సందర్శనకు వచ్చిన మంత్రికి, ఎమ్మెల్యేలకు, కలెక్టర్కు, సీపీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న వినాయక నిమర్జనం

### జోరు వానలో గంగమ్మ ఒడికి గణనాథుడు

మల్యాల సెప్టెంబర్ 24 (జనం సాక్షి)
మల్యాల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వాడవాడలా కొలువైన గణనాథులను తొమ్మిది రోజుల పాటు మండపాల్లో కొలువై భక్తుల నుంచి విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్య బుధవారం సాయంత్రం జోరు వాన కురుస్తున్న వర్షంలో తడుస్తూనే భక్తులు జయజయధ్వానాలు, తీన్మార్ డప్పు చప్పుళ్లు,డీజే పాటల నడుమ నృత్యాలు చేస్తూ వినాయక విగ్రహాలను ఊరేగింపుగా గురువారం కూడా నిమర్జనానికి తరలిస్తున్నారు, శోభాయాత్రగా ఊరేగింపులతో భక్తజన సందోహం భక్తిశ్రద్ధలతో మళ్ళీ ఎప్పుడు వస్తావు గణపయ్య చల్లంగా చూడు గణపయ్య అంటూ గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.





## గణేష్ నిమజ్జనంను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### బోధన రూరల్ సీఐ విజయ్ బాబు

**ఎడపల్లి, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :**
వినాయక నిమజ్జనం ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని పండుగ ప్రాముఖ్యతను చాటాలని బోధన రూరల్ సీఐ విజయ్ బాబు సూచించారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర గణేష్ మండలి వద్ద ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనంలో ఎట్టి పరిస్థితుల్లో డీజీలకు అనుమతి లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. పండుగ వాతావరణం లో వినాయక నిమజ్జనం చేసి మహిళలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. తెల్లవారుజాము వరకు నిమజ్జనం చేయడం ద్వారా లేనిపోని ప్రమాదాలు నెలకొనే అవకాశం ఉందని అందువల్ల యువతి యువకులు నిమజ్జనం వేడుకలను ఉదయం నుండే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు బందోబస్తు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ విజయ్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, వార్డు మెంబర్ కటకం అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు నాయుడు పోతన్న, రత్నాకర్ రెడ్డి, వీరభద్ర గణేష్ మండలి యువకులు ఉన్నారు.

## కుంటలా మారిన గన్నేరువరం

### - కరీంనగర్ ప్రధాన రహదారి



**గన్నేరువరం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రం నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతల్లో వర్షపు నీరు చేరడంతో రోడ్డు కాస్తా నీటి కుంటను తలపిస్తోంది. గుంతల్లో నిలిచిన నీటిలో ఆర్టీసీ బస్సులు, వాహనాలు వెళ్తున్న దృశ్యం ప్రమాదకర పరిస్థితిని తెలియజేస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరి ప్రమాద కరంగా మారింది. గుంతల లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడిన ఘటనలు ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ ఆలయ 17వ వార్షికోత్సవం

**బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని బాబాగార్డెన్ చౌరస్తా వద్ద గల కట్టమైసమ్మ ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పెదకాపు సాయిలు, విడిసి అధ్యక్షుడు గంగాధర్ రావు పట్వారీ, కోశాధికారి గామారపేట శ్రీను, మాసుల ప్రసాద్, పెంటయ్య, శ్రీరామ్ సాయిలు, బండారి లింగురం, పోతయ్య, సాయిబాబా, అబ్బులు, బీర్కూర్ అజయ్, కమల శేఖర్



తదితరులతో పాటు మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 80 వసంతాల వేడుకలను విజయవంతం చేయండి

బోధన్, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :
గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం సమస్యల కోసం నిత్యం కృషి చేస్తూ ఈరోజు ఉపాధ్యాయులు పొందుతున్న ప్రతి సౌకర్యాన్ని సాధించిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కాలేజ్ పాఠశాలలో 80 వసంతాల వైభవోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈరోజు ఉపాధ్యాయ పొందుతున్న పి ఆర్ సి, డి ఏ, పెన్షన్ మొదట సాధించిన సంఘం అని అన్నారు ఈ నెల 27వ తారీకు హైదరాబాదులో నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరుగుతున్న 80 వసంతాల వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ అధ్యక్షులు సంజీవ్ కుమార్, ఎడపల్లి ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్‌మెంట్ పోర్టల్‌పై అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**
**- ప్రతి వాహనానికి జీపీఎస్ ఏర్పాటు చేసి రవాణా పర్యవేక్షణ**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించిన అదనపు కలెక్టర్**





**పెద్దపల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను, వాటికి సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించడానికి వీలుగా ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ స్మార్ట్ అసెస్‌మెంట్ పోర్టల్‌ను పకడ్బందీగా ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ స్మార్ట్ అసెస్‌మెంట్ పోర్టల్ పై లిఅదనపు కలెక్టర్ బి.శ్రీరాములు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ ఇది ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను వాటికి సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించడానికి పూర్తిగా కృత్రిమ మేధస్సు ఆధారితంగా పనిచేసే పోర్టల్ అని, ఇందులో భాగంగా (ఏఐ) ఎనేబుల్డ్ ఎవిడెన్స్ వెరిఫికేషన్ (ఏఐ ఆధారిత సాక్ష్యాల పరిశీలన) విధానం ఉంటుందని,కొనుగోలు కేంద్రాల నిర్వహణను ఫోటో సాక్ష్యాల ద్వారా ఏఐ సహాయంతో సరిచూడటానికి ఇది ఉపయోగపడుతుందని వివరించారు.రవాణా వాహనాల ఏర్పాటు గురించి చర్చిస్తూ, ప్రతి వాహనానికి తప్పనిసరిగా జీపీఎస్ ఉండాలని, దాని ద్వారా వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షించవచ్చని తెలిపారు. గతంలో అనేక రకాల వరి రకాలను సేకరించగా,ఈసారి ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్నాలు మాత్రమే సేకరించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ప్రతి సెంటర్‌లోనూ రైతుల నుండి సేకరించే వరి ధాన్యం నాణ్యతను పరిశీలించడానికి క్లస్టర్ వారీగా సెంటర్లలో తప్పనిసరిగా విలేజ్ సర్వే నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ సర్వే ప్రకారం ఏ రకమైన వరి ధాన్యం అందుబాటులో ఉంటుందో, అవే రకాలు ఆయా సెంటర్లలో సేకరిస్తారని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తహశీల్దార్, మండల, జిల్లా స్థాయిలలో కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సామాగ్రి గన్ని బ్యాగులు,ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు,ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్టర్ చేసుకొని రైతులు వెంటనే విస్తరణ అధికారిని సంప్రదించాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దవల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** రైతు నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ఇప్పటి వరకు చేయించుకొని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకొని రైతు నమోదు సంఖ్యను పొందాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రిజిస్ట్రేషన్ లేనిచో మీరు పండించిన వరి, పత్తి పంటలను ప్రభుత్వ కొనుగోల సెంటర్లలో బోనస్ తో మంచి రేటుతో అమ్ముకోవడానికి అనర్హులు అయితారనీ తెలిపారు.ఈ విషయాన్ని అతి ముఖ్యమైన విషయంగా భావించండి. నమోదులి సంఖ్య లేని రైతు ఎంత కష్టపడిలి లిపండించిన అట్టి ధాన్యాన్ని మీరులి లిప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మంచిలి లాభాదాయకంగా అమ్ముకోలేరు. విధిలేక చివరకు దళారులకు బోనస్ లేకుండా తక్కువ రేటుతో అమ్ముకొని బాగా నష్టపోతారు కావున ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రీలిలి లిచేయించుకొనని రైతులు ఫార్మర్‌లి లిరిజిస్టర్ చేయించుకుని నమోదు సంఖ్యను పొందాలి.దీనికోసం వెంటనే మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు నమోదు చేయించుకొని రైతు నమోదులి లిసంఖ్యను పొందండి మంచి రేటుకు ధాన్యాన్ని అమ్ముకుని అధిక లాభాలు మరియు ఆదాయం పొందండి అని సూచించారు.

# ప్రజలకు మర్యాదపూర్వకంగా,నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి

## సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**సుల్తానాబాద్, 24(జనం సాక్షి):** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐ,స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,కేసులు రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి,పోలీస్ స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐను సీపీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సీపీ సందర్శించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, మరిన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు,సంస్థలతో సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేసి,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు,సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.ఈ తనిఖీలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు,ఎస్ఐ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లను పరిశీలించిన,జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండలంలోని రేగడిమద్దికుంట గ్రామంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పరిశీలించారు. సంబంధిత పెన్షన్ల వివరాలను ఎంపీడీవో దివ్యదర్శనరావు, తహసిల్దార్ బసీరుద్దీన్ జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్యదర్శనరావు మాట్లాడుతూ,సుల్తానాబాద్ గ్రామీణ మండల పరిధిలో మొత్తం 967 పెన్షన్ దరఖాస్తులు ( విడో పెన్షన్ కొరకు 476 దరఖాస్తులు , ఒంటరి మహిళ పెన్షన్ కొరకు 51 దరఖాస్తులు, వికలాంగుల పెన్షన్ కొరకు 235 ధరకాస్థులు, చేనేత కార్మికుల పెన్షన్ కొరకు 36 దరఖాస్తులు,గీత కార్మికుల పెన్షన్ కొరకు 169 ధరకాస్తులు ) స్వీకరించి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ఇట్టి దరఖాస్తులను మండల స్థాయి అధికారులతో ఇంటింటికి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితులు,కుటుంబ పరిస్థితులు పరిశీలించి ఆన్లైన్ చేయడానికి మండల స్థాయిలో ఆరుగురు అధికారులను నియమించడం జరిగిందనీ తెలిపారు. ఇప్పటివరకు వరకు 633 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందనీ,క్షేత్రస్థాయి పరిశీలన భాగంగా రేగడి మద్దికుంట గ్రామంలో పెన్షన్ వెరిఫికేషన్ ఎలా జరుగుతుంది అన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగిందన్నారు.మిగిలిన 334 ధరకాస్థుల పరిశీలన 26,లోగా పూర్తి అవుతుందన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం

**- నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి**
**- రేగడి మద్దికుంట లో,ఇంజనీరింగ్ విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**
**- బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ప్రభుత్వ విఫ్ విజయ రమణారావు**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి పురుగుల మందు తాగించి అతి దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో అక్షిత రాణి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్సింగ్, పెద్దపల్లి ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ ఝా కిషోర్ తో కలిసి మంత్రి మృతురాలు తండ్రి ఇసాక్ తల్లి రజితలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ చదువుతూ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న అక్షితరాణి అనే విద్యార్థిని సింగరేణిలో ఎంట్రన్షిప్ చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13వ న ఇద్దరు వ్యక్తులు ఆమెకి పురుగుల మందు తాగించి అతి పాశవీకంగా హత్య చేశారని ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని హత్యకు కారణమైన వారిని పోలీసులు 24 గంటల్లోపు అరెస్టు చేశారని మంత్రి తెలిపారు. దోషులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేవిధంగా పోలీసులు చార్జిషీటు దాఖలు చేయాలని రామగుండం సీపీని మంత్రి ఆదేశించారు.భవిష్యత్తులో దళితులపై పేదలపై ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు సంబంధించి 2013 తర్వాత ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హై లెవెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.మృతి చెందిన అక్షితరాణి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి అడ్లూరి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాదిత కుటుంబానికి రూ. 4.12 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో నాలుగు లక్షల 12,000 అందజేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు తో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని ప్రకటించినందుకు ఎమ్మెల్యే విజయరమణారావు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

– బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

– ప్రభుత్వ విప్ విజయ రమణారావు : ఇంజనీరింగ్ విద్యార్థిని అక్షితరాణి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు.జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి దోషులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటామని విజయ రమణారావు తెలిపారు.ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.మహిళలపై దాడులను ఉపేక్షించేది లేదు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్. రాష్ట్రంలో మహిళలపై వేధింపులకు పాల్పడిన వాళ్లు ఎంతటి వారైనా శిక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ సింగరేణిలో దళితులపై దాడులు జరుగుతున్నాయని విచారణ జరిపించి బాద్యులైన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీవీ9 రిపోర్టర్, రమేష్ మృతదేహానికి నివాళులర్పించినమంత్రి అడ్లూరి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సిటీ కేబుల్ టీవీ9 విలేఖరి టి కే రమేష్ మృతదేహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, గంట రాములు, గుర్రాల మల్లేశం, కాంగ్రెస్ నేత మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కోదాటి సాయికిరణ్,తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మండలంలోని సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు,సీఐ పొన్నమనేని రంజిత్ రావ్,ఎస్సై చంద్రకుమార్,వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించాలి..

- ◆ లాభాలపైన 40శాతం వాటా కార్మికులకు చెల్లించాలి...
- ◆ గుర్తింపు..ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసింది..
- ◆ కోల్ ఇండియా మాదిరిగా జేబీసీసీఐ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి..
- ◆ బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య..




**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధి (జీడికే.సీఎం,2,2ఏ,ఓసిపి), ఓసిపి.5 ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్‌గబాలేకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) తరపున వినతి పత్రం ఇచ్చారు.అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతు ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచిన లాభాల వివరాలు వెల్లడించని సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా 62.17 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేసినారని ఇప్పటివరకు లాభాల ప్రకటన సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయకపోవడం కార్మికుల కుటుంబాలలో అశాంతి నెలకొల్పిందని తెలిపినారు, తక్షణమే ప్రకటించి వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి 69 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించగా రూ.6,393 కోట్లు లాభం వచ్చినట్లు ప్రకటించింది, గత ఏడాది సెప్టెంబర్ 29న 34% వాటాగా, రూ.802.4 కోట్లు కార్మికుల ఖాతాలలో జమ చేసినారు.ఈ ఏడాది లాభాల్లో 40% వాటా పర్మనెంట్ కార్మికులకు,రూ.10వేలు కాంట్రాక్ట్ కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేసినారు.2023-24 ఆర్థిక సంవత్సరానికి నూతన గనుల సంస్థ అభివృద్ధి కోసం రూ. 2283 కోట్లు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో లాభాల నుండి రూ. 6,393 కోట్లు లాభాలు ప్రకటించిన యాజమాన్యం సుమారు రూ.4,034 కోట్లు నూతన బొగ్గు గనులు సంస్థ అభివృద్ధి కోసం మొత్తం రూ. 6,315 కోట్లు లాభాల నుండి తీసిన ఆర్థిక వనరులను దేనికి ఖర్చుపెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాల పరిమితి ముగిసిందని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జేబీసీసీఐ సంఘాలను సింగరేణి సంస్థలు కోల్ ఇండియా మాదిరిగా ప్రాథమిధ్యం కల్పించాలని డిమాండ్ చేసినారు. సమస్యల పరిష్కారానికి గనులలో నిర్వహించు మైన్స్ కమిటీ, రక్షణ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, జనరల్ మేనేజర్, డైరెక్టర్ పా, సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పరిధిలో నిర్వహించు నిర్మాణాత్మకమైన కమిటీ, సేఫ్టీ ట్రైపార్టైట్, సమావేశాలలో ప్రాతినిధ్యం కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు.పిట్ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ఆకుల హరిణ్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్, మేడ రామ్మూర్తి ఏరియా కార్యదర్శి,పోరండ్ల వెంకటేశం సహాయ కార్యదర్శి, ముస్కుల భాస్కర్ రెడ్డి, కాసర్ల వెంకట రమణారెడ్డి, వేముల శ్రీనివాస్, ఆకుల వీరేశం, డి.నరసింగం, బెల్లంకొండ ముత్యంరావు, సల్వాజి మనోహర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామం 6వ డివిజన్లో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ యూనిఫామ్‌లను స్థానిక 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల (ఆవుల) శ్యామణి-రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 80మంది విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీ యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్నరాణి, ఉపాధ్యాయ బృందం వి.శ్రీధర్, సంతోష్,వెంకటరాజం, రాజిరెడ్డి, సత్యనారాయణ, రమ్య (పీడీ), శ్రీధర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తహిజా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంపై కార్పొరేటర్లతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమీక్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.శుక్రవారం జరగనున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో పలు అంశాలపై కార్పొరేటర్లతో సమగ్రంగా చర్చించారు.కౌన్సిల్ సమావేశంలో రామగుండం నగర అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, డివిజన్లలో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కార్పొరేటర్ల నుంచి వివరాలు తెలుసుకుని సమీక్షించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.




## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో టీబీ పై అవగాహన సదస్సు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 24(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఫార్మేషన్ డే ను పురస్కరించుకొని టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.టిబి రాకుండా టీబీ నివారణకి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నటువంటి అవగాహన సదస్సులో భాగంగా గతంలో టీబీ మందులు వాడిన వారు,వారి కుటుంబ సభ్యులు,60 సంవత్సరాల వయసు పైబడిన వారు, ఎత్తుకు దగ్గ బరువుతక్కువ ఉన్నవారు,మద్యం సేవించేవారు,అధికంగా సిగరెట్ బీడీ చుట్ట తంబాకు తినేటువంటివారు మరియు 15 రోజులకు మించి తేమదతో కూడిన దగ్గు జ్వరం ఉన్నవారు నేరుగా ఎక్రే మరియు పుటం పరీక్ష చేసుకోవాలని టీబి రహిత రాష్ట్రంగా నిలపడమే ధ్యేయంగా గాయత్రి కళాశాల యాజమాన్యం,సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ముందుంటున్నారని దేవ తిరుపతి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు తెలియజేయడం జరిగింది. ఎన్ఎస్-ఎస్ అనేది ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు సమాజసేవలో పాల్గొనేలా ప్రోత్సహించడం సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యతగా వ్యవహరించడం న్యాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం నేను కాదు నువ్వు నాట్ మీ బట్ యు అనే నినాదంతో ముందుకు సాగాలని జె .రవీందర్ సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యారులు ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కుక్కడపు శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నేషనల్ యూత్ ప్రాజెక్టు స్టేట్ ప్రెసిడెంట్ యాదవరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ శతజయంతి సంవత్సరమైనా సెప్టెంబర్ 24, 1969న దీనిని అధికారికంగా ప్రారంభించారని, అందుకే ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రారంభించడానికి కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక బాధ్యతను సమాజం పట్ల సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు.సెలవు రోజుల్లో మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, పచ్చదనం పరిశుభ్రత, ప్రతిఏటా దత్తత తీసుకున్న గ్రామాల్లో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి పాటుపడటం, ప్రజల్లో అవగాహన కల్పించడం ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే విద్యార్థుల్లో, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపే ఒక మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ విభాగంలో విద్యార్థులు ఎక్కువమంది చేరి కళాశాలలో గోదావరిఖని ప్రాంతంలో పలు స్వచ్ఛత కార్యక్రమాలు చేసి, కళాశాలకు, ఎన్ఎస్ఎస్ విభాగానికి మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు మంతెన శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గైక్వాడ్ దేవిదాసు,స్టూడెంట్ కౌన్సిలర్ జెడి కనకయ్య, శ్రీగోదాదేవి, కళాశాల అధ్యాపకులు గసికంటి శంకరయ్య, శాంతారామారావు, కోరే శ్రీనివాస్, కమలాకర్‌రావు,శారద,రమాదేవి,శైలజ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవే పరమార్థంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుకు సాగాలి..

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ఫూర్తివంతంగా ఎన్ఎస్ఎస్ ఫౌర్మేషన్-డే వేడుకలు..**

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్-డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కరీంనగర్ మై భారత్ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ గోలి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాలు,నష్టాలు ఎన్ని ఎదురైనా వాటి నుండి స్ఫూర్తి పొందుతూ ముందుకు సాగిపోవాలి అన్నారు.నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమొరీస్ సినిమాలోని పాట మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థం అందులో ఉంది అనే చంద్రబోస్ రచించిన పాటను తను అంధుల స్కూల్లో 9వ తరగతి చదువుకునే సమయంలో తన స్కూల్లో చిత్రీకరించారని,ఆ ఆర్కెస్ట్రాలో ఫ్లూట్ వాయించిన టీమ్‌లో నేను కూడా సభ్యుడిగా ఉన్నానని,దీనిలో పాల్గొన్న తర్వాత నేను ఇంకా స్ఫూర్తి పొంది నేడు ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు.మన ఎదుగుదలకు అంగ వైకల్యం ఆటంకం కాదని ఆయన అన్నారు. మహాత్మాగాంధీ, జ్యోతిబాపూలే,బాబాసాహెబ్ అంబేద్కర్,సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్‌లా సమాజం /దేశం కోసమే బ్రతకాలన్నారు.తదుపరి సెప్టెంబర్ 16 నుండి 23 వరకు మంచిర్యాల లోని పోలీస్ అకాడెమీ లో డిసాస్టర్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం యువ ఆపద మిత్ర ట్రైనింగ్‌లో పాల్గొన్న 13 మంది ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అలాగే మూడు ఎన్ఎస్ఎస్ యూనిట్లకు నియమించిన కెప్టెన్ అండ్ వైస్ కెప్టెన్స్‌కు బ్యాడ్జెస్ తొడిగి అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జైకిషన్ ఓఝా అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, ఇతర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏం.నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, ఇతర అధ్యాపక బృందం డాక్టర్ జి.సుబ్బారావు,సవిత,సురేష్, శారద, నరేష్, ఆంజనేయులు,అజయ్ కుమార్,రామకృష్ణ,సతీష్, ప్రసాద్, స్రవంతి, ఉషారాణి, సుమలత, నివేదిత,విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ గంగారెడ్డి

**కమ్మర్పల్లి సెప్టెంబర్ 24(జనంసాక్షి)**
మండలంలోని హస కొత్తూరు గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ న్యూ రేషన్ కార్డ్స్ ని లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నలిమేలా రేవతి గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వము లోకి రాగానే పేద ప్రజలకు రేషన్ కార్డులను మంజూరు చేశారని.పేదలు సొంతి ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలను అందజేస్తుంది ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలందరికీ అందుతాయని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. పేద ప్రజలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ పంచాయతీ కార్యదర్శి నర్సయ్య,జిపిఓ శ్రీకాంత్, వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, జుంబరత్ అశోక్ ,కనుక నర్సయ్య,కల్లెడ కాశవ్వ, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్, జిల్లా నాయకులు పడిగెల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు చిన్న మౌలా శ్రీనివాస్, గోపిడి లింగారెడ్డి ,మండపల్లి మహేందర్ ,గోపిడి రాజేశ్వర్ అందేటి రమేష్,దాశ రాజేశ్వర్, కట్ట లింబాద్రి,జంగం మహేష్, పడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్కోల్‌లో గణేష్ లడ్డూ వేలం..

### ఘనంగా విగ్రహ నిమజ్జనం

**సిరికొండ సెప్టెంబర్ 24(జనంసాక్షి) :**
సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ కామారెడ్డి సంతోష్‌రెడ్డి రూ.5 వేల ధరకు లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. భక్తులు భజనలు, భక్తి పాటలు ఆలపిస్తూ గణపయ్య నామస్మరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. గణపయ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## రైతు హామీల అమలుకు బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర

### 27న బోధన్ నుంచి ప్రారంభం.. 33 మండలాలు, 150 గ్రామాల మీదుగా యాత్ర

### రూ.2 లక్షల రుణమాఫీతో పాటు ఎన్నికల హామీల అమలుకు డిమాండ్



**సిరికొండ సెప్టెంబర్ 24(జనంసాక్షి ):**
రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గంగారెడ్డి ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న బోధన్ నుంచి సైకిల్ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులచారి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించనున్న సైకిల్ యాత్ర వివరాలను గురువారం సిరికొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగారెడ్డి వెల్లడించారు.బోధన్ నుంచి ప్రారంభమయ్యే సైకిల్ యాత్ర నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని 33 మండలాలు, 150 గ్రామాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ యాత్ర చేపడుతున్నట్లు గంగారెడ్డి తెలిపారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, రైతుల తరఫున డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.సైకిల్ యాత్రలో రైతులు, కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గంగారెడ్డి కోరారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, బాబురావు, లింబన్న, మారుతి, అజయ్, నరసయ్య, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బహిష్కరణ సరైన పద్ధతి కాదు

### సమస్యను అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలి: శ్రీకాంత్ గౌడ్

**సిరికొండ సెప్టెంబర్ 24(జనం సాక్షి ):**



నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో 39 మంది గౌడలు, 11 మంది దళితులను సామాజికంగా బహిష్కరించడం సరైన పద్ధతి కాదని సిరికొండ మండల గౌడ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ అన్నారు.గ్రామం అంటేనే వివిధ కులాలు, వృత్తులకు చెందిన ప్రజలు కలిసి జీవించే సమాజమని, ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో సామరస్యంగా మెలగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తితే చర్చల ద్వారా పరిష్కరించాల్సింది పోయి సామాజిక బహిష్కరణకు పాల్పడటం సమంజసం కాదని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాల్సిన కమిటీ ఆధ్వర్యంలోనే బహిష్కరణ వంటి చర్యలు చోటుచేసుకోవడం సరికాదన్నారు. దీనివల్ల గ్రామంలో సామాజిక ఐక్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకుని గ్రామంలో నెలకొన్న సమస్యపై విచారణ జరిపి, ఇరువర్గాలతో మాట్లాడి సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు.

## ఇంధన పొదుపే భవిష్యత్తుకు పునాది

### సత్యశోధక్ పాఠశాలలో ఇంధన సంరక్షణపై చిత్రలేఖన పోటీ



**సిరికొండ సెప్టెంబర్ 24(జనం సాక్షి ):**
విద్యార్థుల్లో ఇంధన పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో గురువారం సత్యశోధక్ పాఠశాలలో ఇంధన సంరక్షణపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన శక్తి సామర్థ్య బ్యూరో (బీఈఈ), నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ) ఆదేశాలు, జిల్లా విద్యా శాఖాధికారి ఉత్తర్వుల మేరకు ఈ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులకు "పాఠశాలలో? ఇంటిలో ఇంధనాన్ని ఆదా చేద్దాం", 9, 10 తరగతుల విద్యార్థులకు "ఇంధన సంరక్షణే ఇంధన భద్రతకు కీలకం" అనే అంశాలను కేటాయించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ విద్యుత్ పొదుపు, ఇంధ నాన్ని వృథా చేయకుండా వినియో గించడం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు ఇంధన భద్రత వంటి అంశాలను చిత్రాల ద్వారా చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లా డుతూ చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ఇంధన పొదుపు అలవాట్లను పెంపొందించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దవచ్చ న్నారు. ఇంధనాన్ని పొదుపు చేయడం ప్రతి ఒక్క రి బాధ్యత అని, "ఇంధనాన్ని పొదుపు చేద్దాం? భవిష్యత్తును కాపాడుకుందాం" అనే సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే పోటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య బహుమతులు అందజేసి అభినందించారు. రెండు విభాగాల్లో ఎంపికైన ఉత్తమ చిత్రాలను రాష్ట్రస్థాయి పోటీల కోసం ఎన్‌టీపీసీ కార్యాలయానికి పంపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) డే వేడుకలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** తెలంగాణ యూనివర్సిటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా హాజరైన వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ, 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని, "ఎడ్యుకేషన్ త్రూ సర్వీస్ ? సేవ ద్వారా విద్య" అనే భావనకు ఇది మూల స్ఫూర్తి అని అన్నారు. విద్యార్థులు తరగతి గదిలో పొందిన జ్ఞానాన్ని సమాజ సేవకు అన్వయించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా యువతలో సేవా భావం, సామాజిక బాధ్యత, లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ మాట్లాడుతూ, "నాట్ మీ బట్ యూ" అనే ఎన్ఎస్ఎస్ నినాదం సేవా స్ఫూర్తికి ప్రతీక అని తెలిపారు. 2025?26 విద్యా సంవత్సరంలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు నిర్వహించిన సామాజిక, పర్యావరణ, ఆరోగ్య, పరిశుభ్రత, రక్తదానం, యోగా, గ్రామీణ అవగాహన, ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలను వివరించారు.ప్రొఫెసర్ సి. ఆరతి, ప్రొఫెసర్ జి. రాంబాబు, జిల్లా యువజన అధికారి బి. రమేష్ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు, సానుభూతి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ, యువత బాధ్యతలపై సందేశాలు అందించారు.ఈ సందర్భంగా విద్యావేత్త, మెమరీ ట్రైనర్ ఆండే జీవన్‌రావు ఆధ్వర్యంలో సూపర్ బ్రెయిన్ యోగా అవగాహన, ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు ఏకాగ్రత, శారీరక దృఢత్వం, మానసిక చైతన్యం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ డే వేడుకల్లో భాగంగా యూనివర్సిటీలోని ఆరు



ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లకు వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు బహుమతులు, షీల్డులు అందజేశారు. వాలీబాల్, క్యారమ్, చెస్, బ్యాడ్మింటన్, డ్యాన్స్, మోనో యాక్షన్, స్ట్రీట్ ప్లే, వక్తృత్వం తదితర పోటీల విజేతలను సత్కరించారు.కార్యక్రమంలో డా. ఎం.బి. భ్రమరాంబిక, డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్, డా. సి. శ్రీనివాస్, డా. ఎన్. స్వామి, డా. సి. నరసయ్య, డా. కె. గంగాధర్, డా. డి. శ్రీనివాస్, డా. వి. జలంధర్, డా. నేతా, ఫిజికల్ డైరెక్టర్, డా. కిరణ్ రాథోడ్ తదితర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు మిసిమి విద్యార్థులు ఎపింక

**కమ్మరపల్లి సెప్టెంబర్ 24(జనంసాక్షి)**
జాతీయస్థాయి చౌక్ బాల్ పోటీలకు మిసిమి పాఠశాలలో చదువుతున కే.భానుతేజ 9వ తరగతి యం.శ్రీహర్ష 8వ తరగతి,విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండంట్ బాలి రవీందర్ గురువారం రోజున తెలిపారు.గత నెల రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో నిజామాబాదు జిల్లా జట్టు తరుపున తమ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ రాష్ట్ర జట్టుకి ఎంపికయ్యారని అన్నారు.వీరు వచ్చే నెల 8 9 10 తేదీలలో అస్సాం రాష్ట్రం లోని గౌహతి లో జరిగే జూనియర్ నేషనల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ స్థాయి కి ఎంపికైన విద్యార్థులతో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్ ని కరెస్పాండంట్ బాలి రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రశాంత వాతావరణంలో గణేశుని నిమజ్జనం

**❑ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్**

**మంథని, సెప్టెంబర్ 24, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లామంథని పట్టణంలోని గోదావరి నదిలో బుధవారం భారీగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరిగింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నిమజ్జన కార్యక్రమానికి భారీగా భక్తులు, ప్రజలు తరలివచ్చిన నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వర్షం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులు, ప్రజల కోసం వైద్య సహాయం, త్రాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ప్రాంతంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టినట్లు చైర్మన్ వివరించారు. అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో వర్షంలో సైతం గణేశుని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా ముగిసిందని తెలిపారు. అలాగే గురువారం కూడా గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా భక్తులు, ప్రజలు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, మంథని ఆర్డీఓ కసబోయిన సురేష్, తాసిల్దార్ మహమ్మద్ ఆరీఫొద్దీన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. స్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సందీప్ కుమార్, గౌతమేశ్వర టెంపుల్ చైర్మన్ గుండా రాజు, పలువురు నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ ను సన్మానించిన దేవస్థానం చైర్మన్

**కమాన్ పూర్, సెప్టెంబర్ 24, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి ని ఆదివారహస్వామి దేవస్థానం చెర్మన్ ముస్త్యాల దామోదర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట రొంపికుంట మాజీ ఎంపీటీసీ కటకం నారాయణ తదితరులు ఉన్నారు.

## మంథని నియోజకవర్గం వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జిగా సొప్పరి సంతోష్ కుమార్

**మంథని, సెప్టెంబర్ 24, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జిగా సొప్పరి సంతోష్ కుమార్ నియమితులయ్యారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సొప్పరి సంతోష్ కుమార్ ను తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు నియమించినట్లు పెద్దపల్లి జిల్లా వార్డు సభ్యుల ఫారం ఇంచార్జి తప్పట్ల మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సొప్పరి సంతోష్ మాట్లాడుతూ.. గ్రామాల్లోని వార్డుల్లో నెలకున్న సమస్యలు – వాటి పరిష్కారం దిశగా ముందు ఉండేది వార్డు సభ్యులు మాత్రమే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వార్డుల్లో సమస్యలు పరిష్కారం అయితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. వార్డుల స్థాయి నుండే గ్రామం.. మండలం.. జిల్లా.. రాష్ట్రం.. దేశం.. ఇలా ప్రగతి పథంలో ముందుకు సాగుతేనే.. దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పల్లెల ప్రగతిలో వార్డు సభ్యుల పాత్ర క్రియాశీలకమన్నారు. తన పై ఎంతో నమ్మకంతో కమాన్ పూర్ మండల వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జిగా అపోగించిన బాధ్యతలకు న్యాయం చేసే విధంగా.. వార్డు సభ్యులకు గౌరవమైన హోదా.. హక్కుల సాధన కోసం కృషి చేస్తానని వెల్లడించారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ , పీజీ కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ , పీజీ కళాశాల, కరీంనగర్లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్. రాజిత, పి. విజయ, వి. సంతోష్ , అంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో వనం మనం కార్యక్రమం

**ఎడపల్లి, సెప్టెంబర్ 24 ( జనంసాక్షి ) :**
నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం వనం మనం కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక్ నగర్ లో గల టైం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లతో కలిసి నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ కన్వీనర్ నవీన్, స్టేట్ కోఆర్డినేటర్ గురుచరణము, ఆడిసినల్ సెక్రటరీ భాస్కరరాజ్, జాయింట్ సెక్రటరీ సాయిబాబా, నిజామాబాద్ జోనల్ ప్రెసిడెంట్ సతీష్ మరియు సభ్యులు పోతన్న తదితరులు కలిసి వివిధ రకాల చెట్ల మొక్కలను నాటారు. విద్యార్థులకు కూడా చెట్లు – పర్యావరణం గురించి అవగాహన కల్పించారు.





## కొండగట్టులో ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు యాగశాలలో ప్రత్యేక పూజలు

**మల్యాల సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం మొదటి రోజు పవిత్రోత్సవాలు ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి,యాగశాలలో వివిధ వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు,వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ఉదయం యాగశాల ప్రవేశం,చతుస్థానార్చన,అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాల అనంతరం మూలమంత్ర హవనాలు నిర్వహించి,స్వామివారికి సమర్పించనున్న పవిత్రలకు జలాధివాసం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు.పూర్ణాహుతి,అవధారణలు, మంత్రపుష్పం,తీర్థగోష్ఠి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఆలయ ఈవో అంజన రెడ్డి,సర్పంచ్ ఆదిరెడ్డి, ప్రధాన అర్చకుడు చిరంజీవి,వేద పండితులు అర్చకులు అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రిసిడెన్షియల్ స్కూల్

**ముస్తాబాద్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**




200 కోట్లతో సిరిసిల్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వంనికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మిడిదొడ్డి భానుకుమార్ ధన్యవాదాలు తెలిపారు. భాను కుమార్ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో చరిత్రలో ఇది ఒక సువర్ణ అవకాశమని, నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో భాగంగా సిరిసిల్లలో రూ.200 కోట్లతో పాఠశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ పాఠశాల ఏర్పాటుతో సిరిసిల్ల పరిసర ప్రాంతాల్లోని వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, క్రీడా, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ కే.కే. మహేందర్ రెడ్డి కీ విద్యార్థుల పక్షాన, యువజన పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

## బాధితురాలికి అండగా ప్రజాప్రతినిధులు..

**వెంటనే వికలాంగుల పెన్షన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం..**

**చిగురుమామిడి సెప్టెంబర్ 24(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమాడు మండలం బొమ్మనపల్లి గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు స్పష్టం చేశారు. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మ్యాదరవేన భూలక్ష్మి (భర్త బాలయ్య) గత 6,7 సంవత్సరాలుగా కంటిచూపు కోల్పోయి బాధపడుతున్నారు. పూర్తిగా (100 శాతం) దృష్టి లోపం ఉన్నప్పటికీ,ఆమెకు ఇప్పటివరకు ప్రభుత్వ వికలాంగుల పెన్షన్ అందడం లేదు.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్, స్థానిక నాయకులు ఈరోజు నేరుగా భూలక్ష్మి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె వద్ద ఉన్న వైద్య ధృవీకరణ పత్రాలను (మెడికల్ సర్టిఫికెట్స్)క్షుణ్ణంగా పరిశీలించారు.100% వికలాంగురాలైన ఆమె పెన్షన్‌కు పూర్తిగా అర్హురాలని గుర్తించిన నాయకులు, తక్షణమే స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజుకు ఫోన్ చేసి,భూలక్ష్మికి వెంటనే వికలాంగుల పెన్షన్ మంజూరయ్యేలా అవసరమైన అధికారిక ప్రతిపాదనలను(ప్రపోజల్స్) సిద్ధం చేయాలని ఆదేశించారు.తమ సమస్యపై త్వరితగతిన స్పందించిన ప్రజాప్రతినిధులకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సర్పంచ్ కొంకట మౌనిక, జిల్లా డీసీసీ కార్యదర్శి,వార్డ్ మెంబర్ బదుకోలు దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు అందె సంపత్,మాచమల్ల కిషోర్ రమేష్,యాంసాని వీరేశం నాయకులు తదితరులు పాల్గొని బాధితురాలికి భరోసా ఇచ్చారు.



# అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## సర్పంచ్ మాదరి శ్రీనివాస్



గన్నేరువరం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి): అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మాదాపూర్ గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ అన్నారు. గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు బుధవారం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు ఈరోజు రేషన్ కార్డులు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ భరోసా అని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఈ రేషన్ కార్డుల ప్రయోజనం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా, మన గౌరవ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రజలకు సూచనలు చేస్తూ రేషన్ కార్డులో పేరు, కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా ఉన్నాయో పరిశీలించుకోవాలని, ఏదైనా తప్పు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, రేషన్ కార్డును జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ కార్డు రాకపోతే ఆందోళన చెందకుండా తమ దృష్టికి తీసుకురావాలని, మధ్యవర్తులను నమ్మకుండా అధికారిక మార్గాల ద్వారానే వివరాలు తెలుసుకోవాలని కోరారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందే వరకు గ్రామం తరపున సహకరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రామచంద్రం, భూపాల్ రమేష్, జీపీఓ సతీష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నాయకులు మార్గం మల్లేశం, కల్లెం మల్లారెడ్డి, గంగాధర్, ఆంజనేయులు,నూనె సంజీవరెడ్డి, మల్లారెడ్డి, మార్గం కనకయ్య, సుంకరి రమేష్, బండి తిరుపతి, గొడుగు స్వామి యాదవ్, మానవాడ జోషి, సంపతి, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ పాలకవర్గానికి 24 నామినేషన్లు

### 15 స్థానాలకు పోటీ.. 25న పరిశీలన, 26న ఉపసంహరణ



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ శాఖ పాలకవర్గ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం కరీంనగర్‌లోని ఐఆర్‌సిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. మొత్తం 15 పాలకవర్గ స్థానాలకు 24 మంది సభ్యులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి ఎస్. రామానుజాచార్య తెలిపారు. నామినేషన్ల పరిశీలన ఈ నెల 25న, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ 26న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఉపసంహరణ అనంతరం పోటీ కొనసాగితే అక్టోబర్ 4న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మాటు కాలువపై చెక్ డ్యామ్ ఫలితం..

## నిండుకుండలా ఎల్లయ్య కుంట



రుద్రంగి సెప్టెంబర్ 24 (జనంసాక్షి) మాటు కాలువపై 10 లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ ను నిర్మించడం వల్లే నిన్న కురిసిన వర్షానికి ఎల్లయ్య కుంట నిండుకుండలా నిండిపోయిందని రైతులు, గణనాథులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నిన్నటి రోజున కురిసిన వర్షానికి మండలంలోని కుంటలు, చెరువులు జలకళ సంతరించుకున్నాయి.ముఖ్యంగా మాటు కాలువపై నిర్మించిన చెక్ డ్యామ్ ద్వారా వరద నీరు నేరుగా ఎల్లయ్య కుంటలోకి చేరి కుంట పూర్తిగా నిండిపోయింది.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి,బతుకమ్మ పండగకు ఆడపడుచులు చక్కగా బతుకమ్మను పంపడానికి అనువుగా కుంట నిండడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి కటాక్షం వల్లే వర్షపు నీరు కుంటలోకి చేరిందని, ఈ ప్రాంత ప్రజల తరపున, రైతుల తరపున ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా, ముందుచూపుతో మాటు కాలువపై చెక్ డ్యామ్ ను ఏర్పాటు చేయించడం వల్లే నేడు వర్షపు నీరు వృధా కాకుండా కుంటలోకి చేరిందని, ఈ ఘనత ఈ ప్రాంత ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ కే దక్కుతుందని వారు కొనియాడారు.కుంట నిండడంతో రైతులకు సాగునీటికి ఇబ్బందులు తొలగిపోయాయని, భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,గట్ల మినయ్య, పల్లి గంగాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, సింగిల్ విండ డైరెక్టర్ ధర్నా మల్లేశం, చేలుకల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షున్ని సన్మానించిన శ్రీను బాబు

కమాన్ పూర్, సెప్టెంబర్ 24, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా నియమితులైన నాగారం గ్రామ ఉపసర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ ను గురువారం టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఉప సర్పంచ్ లు రఫిక్ సోహెల్ చొప్పరి శేఖర్, గడ్డం రాజ మహేందర్, కొత్తపల్లి సతీష్, మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.





## నిండుకుండలా గోలపు లొద్ది చెరువు రైతుల్లో ఆనందం

రుద్రంగి సెప్టెంబర్ 24 (జనం సాక్షి) రుద్రంగి మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో ఉన్న గొలపు లొద్ది చెరువు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నిండుకుండలా మారి మత్తడి దూకింది.ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు నామమాత్రంగా కురవడంతో మండల రైతులు, ప్రజలు తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు. వాగులు, చెరువులు వెలవెలబోతుండటంతో పంటల సాగుపై ఆందోళన నెలకొంది.ఈ తరుణంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతంలోని గొలపు లొద్ది చెరువు పూర్తిగా నిండి మత్తడి పోయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చెరువు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి, రాబోయే రోజుల్లో పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు పాత్రికేయులకు తెలిపారు.

# జన్మదిన వేడుకల పేరిట డబ్బు వృథా చేయొద్దు: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



గన్నేరువరం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి): జన్మదిన వేడుకల పేరుతో డబ్బును ఆర్భాటంగా ఖర్చు చేయకుండా సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు వెచ్చించాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామ సర్పంచ్ తాడూరి కరుణశ్రీ – రమణారెడ్డి దంపతుల కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కుమార్తె జన్మదినం సందర్భంగా సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందించడం అభినందనీయమన్నారు. జన్మదిన వేడుకల పేరుతో తల్లిదండ్రులు ఆర్భాటాలకు వెళ్లి అధికంగా డబ్బు ఖర్చు చేస్తున్నారని, ఆ మొత్తాన్ని విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించేందుకు లేదా ఇతర సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే మరింత సార్థకత ఉంటుందన్నారు. పిల్లలు కూడా తమ పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు పుస్తకాలను కానుకగా అందించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

**ఫోన్లకు దూరంగా.. చదువుపై దృష్టి**

విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి చదువుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులపై టీవీలు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల ప్రభావం అధికంగా ఉందన్నారు. వాటికి దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇచ్చే హోంవర్క్‌ను ఇంటికి వెళ్లిన తర్వాత పూర్తి చేయడంతో పాటు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలన్నారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

**త్వరలో గుండ్లపల్లి - పొత్తూరు రోడ్డు పూర్తి**

గుండ్లపల్లి–పొత్తూరు మార్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో జాప్యం జరిగిందని, త్వరలో సమస్యను పరిష్కరించి రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. పూర్వయిన రహదారిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవో సురేందర్, మండల విద్యాధికారి రామయ్య, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటకం తిరుపతి,పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, మాతంగి అనిల్, పర్శోలు వెంకట్, ప్రభాకర్, జయ రాజేశ్వరి, రాపోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన సర్పంచ్ మౌనిక

చిగురుమామిడి సెప్టెంబర్ 24(జనంసాక్షి):
మండలంలోని బొమ్మనపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక,డీసీసీ కార్యదర్శి వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి,అందె సంపత్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థుల బోధనా పద్ధతులను,వారికి అందుతున్న విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను,రోజువారీ మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు,తాగునీరు కల్పించిన సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొంకట మౌనిక నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఉన్న వసతులపై,విద్యార్థుల ప్రగతిపై ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తుకు అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాచమల్ల కిషోర్,మీసేవ రమేష్, యాంసాని వీరేశం తదితరులు ఉన్నారు.



## వేములవాడలో రెండో రోజు కొనసాగిన గణేష్ నిమజ్జన వేడుకలు

### ఆకట్టుకున్న కోయ నృత్యాలు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
వేములవాడలో గత తొమ్మిది రోజులుగా ఘనంగా జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు గురువారం రెండో రోజు కొనసాగుతు నిమజ్జనంతో ముగిశాయి.
పట్టణంలోని పలు వీధులు,కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అన్నదానాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారాయి. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోయ నృత్యాలలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొని వారితో నృత్యాలు చేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన శోభాయాత్రతో వేములవాడ లోని ప్రధాన వీధులు,కూడళ్లు సందడిగా మారాయి. ఈ ఏడాది ఇతర రాష్ట్రాల శైలిని అనుసరిస్తూ భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల విద్యుత్ దీపాలు, భారీ సెట్టింగులు, ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేసిన మండపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. నిమజ్జన శోభాయాత్రలో డప్పులు, డీజేలు,భక్తి గీతాల నడుమ యువత,మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేములవాడ గుడి చెరువు ట్యాంక్ బండ్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం నాలుగు క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియను నిర్వహించారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే,డీఎస్పీ శ్రీనివాసులు,టౌన్ సీఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు కొనసాగాయి. ఈ నిమజ్జన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రామతీర్థపు రాజుతో పాటు వివిధ పార్టీల నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల్ని పరిష్కరిస్తున్నాం, బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ◆**చేనేత సమస్యల్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది. .**
- ◆**పవర్లూమ్ అనుబంధ సంఘాల కార్మికుల యాజమాన్యంతో సమావేశం..**
- ◆**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు..**
- ◆**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను కార్మికులు, నేతన్నలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో చేనేత మరియు జౌళి కార్యాలయంలో పవర్లూమ్ అనుబంధ సంఘాల నాయకులతో, కార్మిక యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రతి ఒక్కరూ చేరుకోవాలని, అక్కడి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి సభా ప్రాంగణం వరకు పాదయాత్రగా వెళ్లాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలని, ముఖ్యమంత్రి సభకు వెళ్లే సమయంలోనే వినతిపత్రాలను సమర్పించేలా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని నేత కార్మికులు, టెక్స్‌టైల్ రంగ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది తదితర రంగాల్లో పనిచేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
సుమారు 300 మంది కార్మికులకు సంబంధించిన సమస్య తన దృష్టికి ఇటీవలే వచ్చిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2023 తర్వాత రావాల్సిన యారన్ సబ్సిడీ, టెక్స్‌టైల్ పార్కులోని సమస్యలు, కార్మికులకు వేతనాలు సకాలంలో అందకపోవడం వంటి అంశాలపై యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు.
2016 తర్వాత శిక్షణ కేంద్రాలు అందుబాటులో లేవని కార్మికులు తన దృష్టికి తీసుకొచ్చారని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి సంబంధిత ఏడీతో ఇప్పటికే మాట్లాడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 30 తర్వాత కార్మిక సంఘాలతో మరోసారి సమావేశమై శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.
వర్కర్ టు ఓనర్ పథకానికి సంబంధించిన షెడ్లను కార్మికులకు అందించాలనే డిమాండ్‌ను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.
సిరిసిల్ల ఆసుపత్రి 200 పడకల నుంచి 350 పడకలకు పెరిగినా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంఖ్య అందుకు అనుగుణంగా పెరగలేదని, దీంతో పనిభారం పెరిగిందని కార్మికులు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఈ సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్, ఆసుపత్రి, నేత, ఇతర రంగాల కార్మికులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

**పేద పిల్లలకు నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం.**

సిరిసిల్లలో పేద, కార్మిక కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని ఆది శ్రీనివాస్ తెలిపారు. సుమారు 1,500 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించే ఈ పాఠశాలలో సెంట్రల్ సిలబస్ తరహాలో విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు.
అదేవిధంగా సిరిసిల్ల నియోజకవర్గానికి సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని



వెల్లడించారు. సుమారు 2,500 మంది పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేలా ఈ పాఠశాల రూపుదిద్దుకోనుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఇది రెండో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అని పేర్కొన్నారు.
చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆది శ్రీనివాస్ అన్నారు. గత ఏడాది 6.96 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు అందించామని, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 4.66 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు. మరో 2 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు త్వరలో ఇవ్వనున్నట్లు చెప్పారు. తద్వారా నేతన్నలకు చేతినిండా పని కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 1,000 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో పేదలు, కార్మికులు, మహిళలు, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రస్తావించారు.
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పుడు భారీ అప్పుల భారం వారసత్వంగా వచ్చిందని పేర్కొంటూ, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విప్ విమర్శలు చేశారు. అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.
సెప్టెంబర్ 30న సిరిసిల్లలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాకుండా జిల్లాలోని కార్మికులు, నేతన్నలు, పేదలు, రైతులు, యువత తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉపయోగించుకోవాలని ఆది శ్రీనివాస్ కోరారు. సిరిసిల్ల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్ సూరదేవరాజ్ చొప్పదండి ప్రకాష్ ఆకునూరి బాలరాజు, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్, యెల్లే లక్ష్మీనారాయణ, చేనేత జౌళి శాఖ అధికారి, కార్మిక సంఘ నాయకులు, యజమానులు, ఆసాములు, పవర్లూమ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి



## సాంఘిక బహిష్కరణ చేయడం చాలా బాధాకరం

**ఆర్మూర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** కల్లు వృత్తి గీత కార్మికులుగా ఉన్న 49 కుటుంబాలను సాంఘిక బహిష్కరణకు గురి చేయడాన్ని జిల్లా గౌడ యువజన సంఘం అధ్యక్షుడు దేగం యాద గౌడ్ ఖండించారు. ఆర్మూర్ పట్టణంలో జిల్లా గౌడ్ యువజన సంఘం తరపున మాట్లాడారు.ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో సాంఘిక బహిష్కరణకు గురిచేయడం చాలా బాధాకరమన్నారు. గీత కార్మికులను రెండు సంవత్సరాలుగా మానసికంగా, శారీరకంగా దాడులకు పాల్పడుతూ సాంఘిక బహిష్కరణ చేయడం ఏంటని ప్రశ్నించారు. సాంఘిక బహిష్కరణ పూర్తికాకున్నా అధికారుల మాటలకు లోబడి ఉన్నామన్నారు.అలాంటి మాపై నిత్య కృత్యంగా సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్నారన్నారు.ఈ సమస్యపై ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు స్పందించి కల్లుగీత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ యువజన సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండలాల సంఘాల అధ్యక్షులు లింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, రాజేందర్ గౌడ్, పూర్ణచంద్ గౌడ్, సురేందర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, తదితరులున్నారు.

### చిన్న వాల్గొట్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**డీజేలు, సినిమా పాటలకు భిన్నంగా కోలాటాలు, భజన కీర్తనలతో మారుమోగిన గ్రామ ప్రధాన వీధులు**

**సిరికొండ సెప్టెంబర్ 24(జనం సాక్షి ):** సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేటి కాలంలో వినాయక ఊరేగింపులు డీజేలు, సినిమా పాటలతో సాగుతున్న తరుణంలో, అందుకు భిన్నంగా భజన పాటలు, కోలాటాలతో గ్రామ ప్రధాన వీధులు మారుమోగేలా నిర్వాహకులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని కోలాటాలు, భజన కీర్తనలతో సందడి చేశారు. భక్తుల జయజయధ్వానాలతో గ్రామ ప్రధాన వీధులు మారుమోగగా, ప్రజలు ఆసక్తిగా ఊరేగింపును తిలకించారు. అనంతరం వినాయకుడి ప్రతిమను గ్రామ ప్రధాన చెరువుకు తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కాంగ్రెస్ కమిటీ ఎస్సి సెల్ గ్రామశాఖ అధ్యక్షుల ఎన్నిక

**గన్నేరువరం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో మానకొండూరు శాసనసభ్యులు టిపిసిసి ఎస్సి సెల్ చైర్మన్ డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి అనిల్ ఆధ్వర్యంలో నూతన ఎస్సి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నుకున్నారు.పారువెల్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంకాల కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి శేఖర్, మంకాల మల్లయ్య, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కుమ్మరి పౌల్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రమేష్, నవండ్ల రామచంద్రన్, హన్మాజీపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు అమ్మిగల్ల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి అమ్మిగల్ల వినోద్, సొల్లు అంజయ్య, మహేష్, జంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అల్వాల ప్రదీప్, గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల హరీష్, చీమలకుంటపల్లె బామండ్ల నరసయ్య,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలువాల కోటి, జెల్ల అంజయ్య, మాంకాల మల్లికార్జున్, లింగంపెల్లి శ్రీకాంత్, అమ్మిగల్ల సంపత్, జంగిటి ప్రకాష్, వరుకొలు వెంకట్, మార్గం మల్లేశ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పీఎం కావాలని పాదయాత్ర..

**ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు..**



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ (ప్రాక్టీస్) కాటూరి వెంకటేశ్వర్లు "ఖీజీఉజీ టనీతీ ఖీతిబవ నీట ఎనిటతీజీ" అనే నినాదంతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తున్నారు. గురువారం పెద్ద కొడప్గల్ మండలం మీదుగా సాగుతున్న పాదయాత్రను బేగంపూర్ గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. శ్యామప్ప పటేల్ మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని అన్నారు. కులం మతం వంటి భేదాలు లేని ఏకైక కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని, ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. పాదయాత్ర చేస్తున్న వెంకటేశ్వర్లకి పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని తెలిపారు. తదనంతరం కాటూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... బీజేపీ పార్టీకి బ్రిటిష్ వారికి మధ్య తేడా లేదని తెలిపారు. భారతదేశాన్ని బ్రిటిష్ ఆక్రమించే ముందు కులాల, మతాల, రాజ్యాల మధ్య చిచ్చుపెట్టి ఆక్రమించారన్నారు. అలానే బీజేపీ ప్రభుత్వం చిచ్చుపెట్టి దేశ సంపదను పేద ప్రజలకు కాకుండా కార్పొరేట్ సెక్టార్లకు దోచిపెడుతుందన్నారు. దేశ సమగ్రత కాపాడే శక్తి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి మాత్రమే ఉందని అన్నారు. రాహుల్ గాంధీని 2029 ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు మల్లప్ప పటేల్, ఇందిరాబాయి, బస్వరాజ్ దేశాయ్, నాగరాజు, రాములు, పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యశోదలో ఆధునిక పద్ధతిలో గుండె జబ్బులకు చికిత్సలు

**గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఎంఎస్ ఆదిత్య.**



**ఆర్మూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అత్యాధునిక పద్ధతుల్లో చికిత్సలు అందిస్తున్నామని గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఎంఎస్ ఆదిత్య అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ఏంజె ఆసుపత్రిలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అధిక పని లేకపోవడం,లావు కావడం,బిపి సమస్య,జంక్ ఫుడ్,సెల్ ఫోన్లు అతిగా చూడడం,అతిగా ఆహారం తినడం,వాతావరణ మార్పులు,మానసిక ఒత్తిడితో గుండె జబ్బులు అవకాశం ఉందన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి బిపి,బ్లడ్ ప్రెషర్లను పరీక్ష చేయించుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.ఏడాదికి ఒకసారి 2డికో, ఈసీజీ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఆర్మూర్ ఎంజె ఆస్పత్రిలో 2016 నుంచి ప్రతి 2వ,4వ గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గుండె వ్యాధి జబ్బులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేస్తానన్నారు.గుండె జబ్బుతో బాధపడుతున్న వారు సంప్రదించచలన్నారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్లు సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

## యశోదలో ఆధునిక పద్ధతిలో గుండె జబ్బులకు చికిత్సలు

**గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఎంఎస్ ఆదిత్య.**



**ఆర్మూర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అత్యాధునిక పద్ధతుల్లో చికిత్సలు అందిస్తున్నామని గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఎంఎస్ ఆదిత్య అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ఏంజె ఆసుపత్రిలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం అధిక పని లేకపోవడం,లావు కావడం,బిపి సమస్య,జంక్ ఫుడ్,సెల్ ఫోన్లు అతిగా చూడడం,అతిగా ఆహారం తినడం,వాతావరణ మార్పులు,మానసిక ఒత్తిడితో గుండె జబ్బులు అవకాశం ఉందన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి బిపి,బ్లడ్ ప్రెషర్లను పరీక్ష చేయించుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.ఏడాదికి ఒకసారి 2డికో, ఈసీజీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆర్మూర్ ఎంజె ఆస్పత్రిలో 2016 నుంచి ప్రతి 2వ,4వ గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గుండె వ్యాధి జబ్బులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేస్తానన్నారు.గుండె జబ్బుతో బాధపడుతున్న వారు సంప్రదించచలన్నారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్లు సాయినాథ్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.



## న్యావనంది చెరువు కట్టకు కొత్త కళ

**మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి.. రూ.1.40 కోట్లతో రహదారి పనులు**



**సిరికొండ సెప్టెంబర్ 24(జనంసాక్షి ):** సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామ చెరువు కట్టపై నుంచి రావుట్లకు వెళ్లే రహదారి అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ నాయకుడు మామిడికింది మహిపాల్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు, కట్టపై నుంచి వెళ్లే రహదారిని రూ.1.40 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రహదారి, చెరువు కట్టకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయితే న్యావనంది నుంచి రావుట్ల వైపు రాకపోకలు సాగించే ప్రజలకు సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉందన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మహిపాల్ తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కరీంనగర్‌లో ప్రశాంతంగా, వైభవంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవాలు

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా ముగిశాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహా ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, దిగ్విజయంగా పూర్తి కావడానికి నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు అందించిన నిరంతర సహకారం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మొదటి నుంచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరపాలక సంస్థ అన్ని ఏర్పాట్లనూ పూర్తి స్థాయిలో చేపట్టిందని తెలిపారు. బండి సంజయ్ కుమార్ అనివార్య కారణాల వల్ల ప్రత్యక్షంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఢిల్లీ నుంచే ప్రతి గంటకూ కరీంనగర్ నిమజ్జన పరిస్థితులను తెలుసుకుంటూ అధికారులకు, యంత్రాంగానికి తగిన ఆదేశాలు, సూచనలు అందించారని యాదగిరి సునీల్ రావు వివరించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరవ్యాప్తంగా వివిధ గణేష్ మండపాల్లో ప్రతిష్ఠించిన దాదాపు 2వేల 3వందల గణపతి విగ్రహాలను భక్తులు ఎంతో ఉత్సాహంతో, వర్షం కురుస్తున్నప్పటికీ ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారని తెలిపారు. చింతకుంట, మానకొండూర్, కొత్తపల్లి తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల వద్ద ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా ముందస్తుగా చేసిన ఏర్పాట్లు ఎంతగానో ఉపయోగపడ్డాయని వివరించారు. నిరంతరం పర్యవేక్షిస్తూ, నిమజ్జనం సజావుగా సాగేలా తగిన మార్గదర్శకత్వం వహించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు. క్రమశిక్షణతో, ఆధ్యాత్మిక భావనతో ఉత్సవాల్లో పాల్గొని, నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి సహకరించిన కరీంనగర్ నగర ప్రజానీకానికి, భక్తులకు, వినాయక మండపాల నిర్వాహకులకు, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీల సభ్యులకు, కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు, జిల్లా యంత్రాంగానికి, పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. నిమజ్జన ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి చివరి విగ్రహం నిమజ్జనమయ్యే వరకు తాము, మేయర్, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ యంత్రాంగం క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండి పర్యవేక్షించామని యాదగిరి సునీల్ రావు తెలిపారు.

# సుందరగిరి ఊర చెరువు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

## ఉర చెరువు మత్తడి పొంగిపొర్లుతుండడంపై సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి హర్షం..

**చిగురుమామిడి సెప్టెంబర్24(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలోని ఊర చెరువు మత్తడి పడి, పొంగిపొర్లుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల గ్రామంలో తాగునీటికి కానీ,సాగునీటికి కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పంటలు బాగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటూ తాము ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



మెడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్,శ్రీమూర్తి శ్రీనివాస్, మంథని ప్రియాంక మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్ కుమార్,మాజీ దేవస్థానం చైర్మన్ గందే సంపత్ కుమార్,పెసరూ శ్రీనివాస్, మారుపాక రమేష్, సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల వీరకుమార్,పాలకేంద్రం చైర్మన్ పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సాతారం గ్రామంలో

# మరో అభివృద్ధి పనికి శ్రీకారం

**మల్లాపూర్, సెప్టెంబర్ 24,(జనంసాక్షి )**

మండలం లోని సాతారం గ్రామంలో ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని సాతారం గ్రామంలో మరో అభివృద్ధి పనికి గురువారం రోజున గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ శ్రీకారం చుట్టారు ముత్యాలుపోచమ్మ గుడి నుండి శ్మశానవాటిక , పెద్ద వాగు వరకు స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టరు.ఈ మార్గంలో రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉండేలా స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సాతారం సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ తెలిపారు.

**ప్రజల అవసరమే ప్రాధాన్యతగా?గ్రామ అభివృద్ధే లక్ష్యంగా?**

సాతారం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు! ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి వార్డు సభ్యులు జెడి ముత్యం అచ్చ చిన్న రాజన్న ఆర్మూర్ శ్రీనివాస్ కార్యదర్శి వినోద్ మరియు కొప్పెర నడిపి హనుమంతు గున్నల శ్రీనివాస్ గుర్రం నరసయ్య గడ్డం లింగారెడ్డి మక్కల సతీష్ చెక్కపల్లి మహేష్ నేతుల అశోక్ మెడకొక్కల వెంకటేష్ పోతర్ల రఘుపతి సురేష్ కార్తీక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కరెంటు కుట్రలను బయటపెడతాం..

## సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్-టీబీజీకేఎస్ నేతల నిరసన..

గోదావరిఖని, జనంసాక్షి :

కాంగ్రెస్ ప్రభుత్వ కరెంటు కుట్రలను బయటపెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు, మాజీ మంత్రి, టీజీబీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన బీఆర్ఎస్ బృందం గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి హెడ్ ఆఫీస్‌ను సందర్శించింది.ఈ బృందంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీజీబీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.సింగరేణి హెడ్ ఆఫీస్ వద్దకు చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు, అధికారుల వైఖరికి నిరసనగా కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో కరెంటు కోతలు విధించడంతో ఇళ్లకు విద్యుత్ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పది సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఇలాంటి విద్యుత్తు సంక్షోభం రాలేదని వారు పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యవసాయంపై ప్రభావం, పరిశ్రమలకు ఇప్పటికే పవర్ హాలిడే ప్రకటించారని, రాబోయే యాసంగి/వేసవి పంటలకు కూడా పూర్తి స్థాయిలో పవర్ హాలిడే ఇచ్చే యోచనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆరోపించారు.థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు సింగరేణి సంస్థ సరిపడా బొగ్గు సరఫరా చేయకపోవడం వల్లే విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా



పడిపోయింది.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు దాదాపు రూ.52,000 కోట్ల నుండి రూ.60,000 కోట్ల వరకు బకాయిలు పడటమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం.బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ముమ్మాటికీ వైఫల్యమే.కేసీఆర్ పాలనలో 72 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న సింగరేణి బొగ్గు ఉత్పత్తి, నేడు కేవలం 58 లక్షల టన్నులకు పడిపోయింది. గతంలో లభించిన 24 గంటల ఉచిత విద్యుత్ పోయి, నేడు కనీసం 6 గంటలు కూడా కరెంటు రాని దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, విద్యుత్ రంగంలో నెలకొన్న సంక్షోభాన్ని ప్రజలకు విడమరిచి చెప్పడానికే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పవర్ స్టేషన్లు,సింగరేణి భవన్‌ల వద్ద ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు నేతలు స్పష్టం చేశారు.అదేవిధంగా సింగరేణి పెంచడానికి ఉత్పత్తికి సంబంధించిన పనిముట్లు, మిషనరీ కొనుగోళ్లకు డబ్బులు లేక ప్రొడక్షన్ కుంటుపడిందని పేర్కొన్నారు.సంస్థకు సంబంధించిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి నూతన బొగ్గు గనుల స్థాపనకు సహకరించాలని తద్వారా తెలంగాణ విద్యుత్ కేంద్రాలను నడిపి రైతులకు గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కి వినతి అందించి విద్యుత్ కోతలపై ప్రశ్నించగా అధికారులు సైతం సరైన సమాధానం చెప్పలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రామగుండం టిబిజికెస్ నాయకులు నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, జాహిద్‌షాష,చెల్పూరి సతీష్, మొదంపల్లి రాజేశం,దూట శేషగిరి, ఉప్పులేటి తిరుపతి, అప్సర్‌పాషా,రహమాన్,అన్ని ఏరియాల టీబిజీకేస్ శ్రేణులు పాల్గొన్నారు.




# అక్టోబర్ 1న జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**- తెలంగాణకు జానపద అకాడమీ, యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి..**

**- కళాకారుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా ఉద్యమిద్దాం..**

**- తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకె రాజేష్, సలహాదారు కే.స్వామి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

కళాకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గోదావరిఖనిలో కళాభవన్ నిర్మించాలని తారా ఆర్ట్స్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్, సంస్థ గౌరవ సలహాదారు, ఇప్టా జాతీయ సమితి సభ్యుడు కే.స్వామి కోరారు.పెద్దపల్లి,మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు చెందిన వందలాది మంది కళాకారులతో అక్టోబర్ 1న దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.2018 జనవరిలో హైదరాబాద్‌లోని శ్రీత్యాగరాయ గానసభలో పురుడుపోసుకున్న తారా ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ స్థాయిలోని వేలాది మంది శాస్త్రీయ, జానపద కళాకారుల ప్రతిభను గుర్తించి వివిధ వేదికలపై పరిచయం చేస్తూ,పీవీ నరసింహారావు శత జయంతి, నల్ల వజ్రం పురస్కారాలతో సత్కరిస్తున్నామని చెప్పారు.తద్వారా భారతదేశ కీర్తి ప్రతిష్టలను, తెలుగుతేజాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో వేలాది మంది జానపద కళాకారులు కళనే వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్నప్పటికీ తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందడం లేదన్నారు.అనేక మంది కళాకారులు ఆర్థిక, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కళలకు నిలయమైన గోదావరిఖని ప్రాంతంలో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులున్నప్పటికీ వారి ప్రదర్శనలకు సరైన వేదిక లేదన్నారు.

**40 ఏళ్లుగా కళాభవన్ కోసం ఎదురుచూపులు..**

గోదావరిఖనిలో కళాభవన్ నిర్మాణం కోసం దాదాపు 40 ఏళ్లుగా ప్రభుత్వాలు,ఎమ్మెల్యేలు, అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్నా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని రాజేష్ తెలిపారు. కళాభవన్ కోసం ఎదురుచూసిన పలువురు ప్రతిభావంతులైన కళాకారులు కాలం చేయడం బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా జానపద అకాడమీ, యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాకు ఒక కళాభవన్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లేందుకు వారిని కూడా ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించినట్లు తెలిపారు.కళాకారుల సమస్యలపై చర్చించేందుకు అక్టోబర్ 1న దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద జరిగే ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల కళాకారులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పాత్రికేయులు సహకరించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో తారా ఆర్ట్స్ అకాడెమీ బాధ్యులు పెద్దుల శ్రీనివాస్,చల్లా ప్రవీణ్ కుమార్,శేఖర్,స్థానిక సీనియర్ కళాకారులు దామెర శంకర్, మేజిక్ రాజా, చంద్రపాల్, కుమార్‌పటేల్,గురుమూర్తి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.